


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి : 3 | సంచిక : 256 | ఏప్రిల్ 4 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





# మందుబాబులకు భారీ షాక్.. తాగాలంటే భయపడాల్సిందే!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 03**

మందుబాబులకు షాకింగ్ న్యూస్! త్వరలో మీ ఫేవరెట్ బ్రాండ్ల ధరలు చుక్కలు చూపించబోతున్నాయి. మద్యం తయారీ కంటే ప్యాకేజింగ్ ఖర్చులు తడిసి మోపెడవ్వడమే దీనికి ప్రధాన కారణం ముఖ్యంగా బీర్ బాటిళ్లు, విస్కీ సీసాల తయారీకి వాడే గ్యాస్ ధరలు పెరగడంతో కంపెనీలు బెంబేలెత్తిపోతున్నాయి. ఎండలు ముదురుతున్న వేళ బీర్ల కొరత ఏర్పడే ఛాన్స్ కూడా ఉంది. అసలు ఈ ధరల పెరుగుదల వెనుక ఉన్న కారణాలు చూద్దాం..

**ప్యాకేజింగ్ సెగ.. గ్యాస్ కొరత సెగ:**

మద్యం తయారీలో ముడిసరుకు కంటే ఇప్పుడు ప్యాకేజింగ్ ఖర్చే కంపెనీలకు పెద్ద భారంగా మారింది. విస్కీ, బ్రాందీ లాంటి స్పిరిట్స్ ప్యాకేజింగ్ ఖర్చు 20% ఉంటే, బీర్ల విషయంలో ఇది ఏకంగా 40% వరకు ఉంటోంది. ఈ బాటిళ్లను తయారు చేసే గ్లాస్ ఫర్నేస్‌లు (కొలిమి) నిరంతరం మండాలంటే సహజ వాయువు (గ్యాస్) తప్పనిసరి. మన దేశం తన గ్యాస్ అవసరాల కోసం 40% వరకు ఖతార్‌పైనే ఆధారపడుతోంది. ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల గ్యాస్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడి, అది నేరుగా గాజు బాటిళ్ల ఉత్పత్తిపై దెబ్బకొడుతోంది. ఫలితంగా బాటిళ్ల తయారీ ఖర్చు భారీగా పెరిగిపోయింది.

## రైతు భరోసా రెండో విడత నిధుల జమ షెడ్యూల్ ఖరారు, ఈ సారి వీరికే..!!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 03**



తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతు భరోసా రెండో విడత నిధుల జమ పైన స్పష్టత ఇచ్చింది. మూడు విడతల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం అందులో భాగంగా తొలి విడత నిధులను విడుదల చేసింది. కాగా, రెండో విడత నిధులు ఏ కేటగిరీలో రైతుల ఖాతాల్లో జమ చేయనుందో స్పష్టం చేసింది. దీంతో, రైతు భరోసా నిధుల కోసం వేచి చూస్తున్న రైతులకు రిలీఫ్ దక్కనుంది. రైతులకు తెలంగాణ ప్రభుత్వం మరీ కీలక అప్డేట్ ఇచ్చింది. రైతు భరోసా పథకంలో భాగంగా రెండో విడత నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఏప్రిల్ రెండో వారంలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సీఎం రేవంత్ తాజాగా రైతుల భరోసా నిధుల పైన సమీక్ష చేసారు. రైతులకు ఇచ్చిన హామీ విధంగా నిధులు జమ చేయాలని నిర్దేశించారు. అందులో భాగంగా ఆర్థిక శాఖ రూ. 2,650 కోట్లను సమీకరించే పనిలో పడింది. ప్రభుత్వ ఖర్చులు, ఇతర చెల్లింపులతో

## టీఆర్ఎస్ అనే పేరు ఇప్పుడు ఫ్రీ.. ఎవరైనా వాడుకోవచ్చు:- కవిత వ్యాఖ్యలు


**మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 03**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి



## అర్ధరాత్రి మీటింగ్.. తెల్లవారేసరికి సీన్ రివర్స్! రష్యాతో భారత్ కొత్త వ్యూహం

**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 03**



ప్రపంచరాజకీయాల్లో ఎన్ని మార్పులు వచ్చినా భారత్-రష్యా సంబంధాలు మాత్రం చెక్కుచెదరవని మరోసారి స్పష్టమైంది. రష్యా మొదటి ఉప ప్రధానమంత్రి డెనిస్ మాంతురోవ్ గురువారం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక సహకారం, కనెక్టివిటీ మార్గాలు, ఇంధన భద్రత వంటి కీలక అంశాలపై ఇరు దేశాల నేతలు లోతుగా చర్చించారు. 2025 డిసెంబరులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన సందర్భంగా కుదిరిన "ప్రత్యేక, విశేష

## బాలల సంక్షేమ సంస్థల్లో అక్రమాలు తక్షణ చర్యలు అవసరం!?

**మన దునియా,జయశంకర్ భూపాలపల్లి జిల్లా:ఏప్రిల్ 03**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల సంక్షేమం కోసం స్థాపించబడిన బాలరక్ష భవన్ వంటి కీలక సంస్థల్లో కొంతమంది ఉద్యోగులు సరైన రీన్యూవల్ లేకుండా, నకిలీ (ఫేక్) సర్టిఫికెట్ల ఆధారంగా ఉద్యోగాలు కొనసాగిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. సంబంధిత అర్హతలు, సర్టిఫికెట్లు గడువు ముగిసినా వాటిని రీన్యూ చేయకుండా లేదా తప్పుడు పత్రాలు సమర్పిస్తూ కొంతమంది ఉద్యోగులు నిరంతరం జీతాలు పొందుతున్నట్లు సమాచారం. ఇది ప్రభుత్వ నిబంధనలకు



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## రైతు భరోసా రెండో విడత నిధుల జమ షెడ్యూల్ ఖరారు, ఈ సారి వీరికే..!!

(మొదటి పేజీ తరువాయి)

పాటుగా రైతులకు భరోసా కింద అవసరమైన నిధులు అందించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేసారు. రెండో విడతలో ఎకరానికి మించి భూమి ఉన్న రైతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ముఖ్యంగా సుమారు 5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులు ఈ దఫాలో ప్రయోజనం పొందనున్నారు.

రెండో విడతలో నిధులు దక్కేది వీరికే కాగా, ప్రభుత్వం ఇప్పటికే మొదటి విడతలో ఇప్పటికే 70 లక్షల మంది రైతులకు రూ.3,590 కోట్లను మార్చి 22న జమ చేశారు. దీంతో వ్యవసాయ పనులకు కొంత ఆర్థిక ఊరట లభించింది. మిగతా రైతులకు మూడో విడతలో నిధులు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఈనెల చివరినాటికి మొత్తం చెల్లింపులు పూర్తి చేయాలని నిర్ణయించింది. అయితే, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ.6 వేల చొప్పున సాయం అందిస్తున్న ప్రభుత్వం, మొత్తం పథకం అమలుకు దాదాపు రూ.9 వేల కోట్లు అవసరమని అంచనా వేసింది. నిధుల పరిమితి కారణంగా ఈసారి మూడు దశల్లో డబ్బులు విడుదల చేస్తోంది. ఇప్పుడు రెండో విడత నిధుల పైన స్పష్టత రావటంతో పెద్ద సంఖ్య లో రైతులకు ప్రయోజనం దక్కనుంది.

## టిఆర్ఎస్ అనే పేరు ఇప్పుడు ఫ్రీ.. ఎవరైనా వాడుకోవచ్చు:- కవిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

పేరు ప్రస్తుతం “ఫ్రీ” అయిందని, దాన్ని ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చని వ్యాఖ్యానించారు. రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.తమ పార్టీ ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే ముందుకు సాగుతుందని కవిత స్పష్టం చేశారు. తమకు బాహ్య రాష్ట్రాలకు చెందిన సిద్ధాంతకర్తలు లేరని, ముఖ్యంగా బిహార్‌కు చెందిన సిద్ధాంతాలను అనుసరించడం లేదని తెలిపారు.ఇక భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శిస్తూ, పార్టీ క్రియాశీలతపై ప్రశ్నలు లేవనెత్తారు.ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపే మీరా మాకు నీతులు చెప్పేది? రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం విజయన్ ఫైర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కేరళలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆ రాష్ట్ర సర్కారుపై చేసిన విమర్శనాత్మక వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, వాస్తవాలను తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. సొంత రాష్ట్రంలో పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపే వ్యక్తి, సామాజిక పురోగతి గురించి కేరళకు పాఠాలు చెప్పడానికి ప్రయత్నించడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. కేరళ సాధిస్తున్న సుస్థిర, సమ్మిళిత అభివృద్ధిని దెబ్బతీయాలనుకునే వారికి రేవంత్ రెడ్డి ఒక గొంతుకగా మారారని విజయన్ ఆరోపించారు.కేరళలో అవినీతి, దుష్పరిపాలన ఉందని ఆరోపించే ముందు రేవంత్ రెడ్డి అధికారిక గణాంకాలను పరిశీలించాలని పినరయి విజయన్ సూచించారు. “దేశంలోనే అత్యంత తక్కువ అవినీతి ఉన్న రాష్ట్రం కేరళ అని ఆయనకు తెలియదా? నీతి ఆయోగ్ ఎస్‌డీజీ ఇండెక్స్ (2023-24)లో కేరళ 79 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంటే, తెలంగాణ ఆరో స్థానంలో ఉంది. మీ రాష్ట్రంలోని లోపాలను కప్పిపుచ్చుకోవడానికి కేరళను కించపరచడం చాలా విచారకరం“ అని విజయన్ అన్నారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారమే కేరళలో పేదరికపు రేటు కేవలం 0.55 శాతం అని, ఇది దేశంలోనే అత్యల్పమని గుర్తుచేశారు. 2025 చివరి నాటికి తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలవబోతోందని తెలిపారు. అదే సమయంలో తెలంగాణలో పేదరికం 5.88 శాతంగా ఉందని, అక్కడి నిరుపేదలను ఆదుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు.అంతేకాకుండా, కేరళలో అక్షరాస్యత 95.3 శాతం ఉండగా, తెలంగాణలో 76.9 శాతం వద్దే ఆగిపోయిందని విజయన్ చురకలంటించారు. కేరళలో శిశు మరణాల రేటు (ఐఎంఆర్) కేవలం 5గా ఉందని, ఇది అమెరికా (5.6) కన్నా మెరుగని పేర్కొన్నారు. కానీ తెలంగాణలో ఈ రేటు దాదాపు నాలుగు రెట్లు ఎక్కువగా ఉందని విమర్శించారు. తమ ప్రభుత్వ పాలనా నమూనాను రేవంత్ రెడ్డి విమర్శించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. “2025 సెప్టెంబర్ 1న, తెలంగాణకు చెందిన రెవెన్యూ, సర్వే ఉన్నతాధికారుల బృందం తిరువనంతపురం వచ్చి మా డిజిటల్ ల్యాండ్ రికార్డ్ సిస్టమ్ ‘ఎంతే భూమి‘ని అధ్యయనం చేసింది. ఒకవైపు మీ అధికారులు మా నమూనాను నేర్చుకోవడానికి వస్తుంటే, మరోవైపు మీరు బహిరంగంగా ఎగతాళి చేయడం ఎంతవరకు సమంజసం?“ అని రేవంత్ రెడ్డిని విజయన్ ప్రశ్నించారు. కేరళ, కేంద్ర ప్రభుత్వాల మధ్య లాలూచీ ఉందని రేవంత్ చేసిన ఆరోపణను విజయన్ కొట్టిపారేశారు. కేరళ అభివృద్ధిని అడ్డుకునేందుకు కేంద్రం విధిస్తున్న ఆర్థిక ఆంక్షలపై, అప్పుల పరిమితిపై ఒక్క మాట కూడా మాట్లాడని కాంగ్రెస్ పార్టీయే బీజేపీకి నిజమైన ‘బీ-టీమ్‘ అని ఆరోపించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు పదేపదే ఆలస్యం చేసే ప్రభుత్వం నడుపుతున్న ముఖ్యమంత్రి, కేరళకు నేర్పడానికి ఏమీ లేదని అన్నారు. పాలన, ప్రజా సంక్షేమం గురించి నిజమైన పాఠాలు నేర్చుకోవాలంటే తెలంగాణ ముఖ్యమంత్రిని కేరళకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని పినరయి విజయన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.




# అర్ధరాత్రి మీటింగ్.. తెల్లవారేసరికి సీన్ రివర్స్! రష్యాతో భారత్ కొత్త వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

వ్యూహాత్మక భాగస్వామ్యం“ రోడ్‌మ్యాప్ అమలుపై మాంతురోవ్ ప్రధానికి వివరించారు.ప్రస్తుత భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భారతదేశానికి అవసరమైన ఎరువులు, ముడి చమురు మరియు ఎల్‌పీజీ సరఫరాలో రష్యా అగ్రగామిగా నిలుస్తోంది. వాణిజ్య రంగంలో సాధించిన పురోగతిని, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలిచే ఎరువుల సరఫరాలో రష్యా అందిస్తున్న సహకారాన్ని మాంతురోవ్ ప్రధానికి వివరించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటును తగ్గించి, ద్వైపాక్షిక వ్యాపారాన్ని మరింత సమతుల్యం చేయడమే లక్ష్యంగా కొత్త ప్రణాళికలు రూపొందుతున్నాయి.

**కనెక్టివిటీ: కొత్త వాణిజ్య మార్గాల అన్వేషణ**

ఈ భేటీలో ప్రధానంగా ‘కనెక్టివిటీ‘ అంశం చర్చకు వచ్చింది. సాంప్రదాయ మార్గాలపై ఆధారపడటాన్ని తగ్గించి, లాజిస్టిక్స్ ఖర్చులను ఆదా చేసేందుకు ప్రత్యామ్నాయ కారిడార్ల నిర్మాణంపై ఇరు పక్షాలు మొగ్గు చూపుతున్నాయి. ఇందులో భాగంగా ఇంటర్నేషనల్ నార్త్-సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ మరియు చెన్నై-వ్లాదివోస్టోక్ ఈస్టర్న్ మారిటైమ్ కారిడార్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మార్గాలు అందుబాటులోకి వస్తే భారత్-రష్యాల మధ్య రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది.

**అమెరికాకు షాక్, రష్యా నుంచి 60 మిలియన్ బ్యారెళ్ల చమురు!**

**2026లో మోదీ రష్యా పర్యటన?**

గత ఏడాది పుతిన్ పర్యటనను గుర్తు చేసుకున్న ప్రధాని మోదీ, ఇరు దేశాల మధ్య నిరంతర ఉన్నత స్థాయి సంభాషణలు కొనసాగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 2026లో ప్రధాని మోదీ రష్యాలో పర్యటించే అవకాశం ఉందని, ఆ పర్యటన ద్వారా ద్వైపాక్షిక సంబంధాలు మరో శిఖరానికి చేరుతాయని దౌత్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇంధన రంగంలోనే కాకుండా పారిశ్రామిక సహకారం, ప్రజల మధ్య సంబంధాలను పెంచడానికి కూడా ఈ సమావేశం పునాది వేసింది.బిమారుతున్న అంతర్జాతీయ సమీకరణాల మధ్య, రష్యా వంటి దీర్ఘకాలిక భాగస్వామితో సంబంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా భారతదేశం తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని చాటుకుంటోంది. క్రమం తప్పకుండా జరుగుతున్న ఈ చర్చలు ఇరు దేశాల మధ్య ఉన్న పరస్పర విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# బాలల సంక్షేమ సంస్థల్లో అక్రమాలు తక్షణ చర్యలు అవసరం!?

(మొదటి పేజీ తరువాయి)

విరుద్ధమే కాకుండా, బాలల భద్రత మరియు వారి భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారుతోంది. ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ అక్రమ చర్యలకు కొందరు ఉన్నతాధికారుల సహకారం ఉందని ఆరోపణలు ఉన్నాయి. వారి మద్దతుతో ఈ వ్యవహారం కొనసాగుతుండడం వల్ల ప్రజల్లో వ్యవస్థపై నమ్మకం దెబ్బతింటోంది.

కావున తక్షణ చర్యలు తీసుకోవాలి:

ఫేక్ సర్టిఫికెట్లతో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఈ వ్యవహారంలో సహకరించిన అధికారులను కూడా విచారణలోకి తీసుకోవాలి

బాలరక్ష భవన్ నిర్వహణలో పారదర్శకతను తీసుకురావాలి

ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే, ప్రజా సంఘాలు మరియు బాధితులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

అందువల్ల, ప్రభుత్వం తక్షణమే స్పందించి బాలల హక్కులను రక్షించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.

# మందుబాబులకు భారీ షాక్.. తాగాలంటే భయపడాల్సిందే!




పెరగనున్న ధరలు.. కంపెనీల డిమాండ్:

ఇండియన్ మాల్ట్ విస్కీ అసోసియేషన్ అంచనా ప్రకారం, కేవలం గ్యాస్ ధరల పెరుగుదల వల్లే గాజు బాటిళ్ల ధర 15-20% పెరిగింది. దీనికి తోడు అంతర్జాతీయంగా షిప్పింగ్ ఛార్జీలు కూడా భారంగా మారాయి. దీంతో లాభాలు తగ్గకుండా చూసుకోవడానికి మద్యం కంపెనీలు ఒక్కో బ్రాండ్ మీద 10-15% ధరల పెంపును కోరుతున్నాయి. ఇక ముఖ్యంగా ప్రీమియం సెగ్మెంట్ మద్యం ధరల్లో ఈ మార్పు తక్షణమే కనిపించే అవకాశం ఉంది. అంటే, ఇకపై మీరు కొనే ప్రతి బాటిల్ లేదా పెగ్గు మీద అదనపు భారం పడటం ఖాయమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

వేసవిలో బీర్ల కొరత ముప్పు:

సాధారణంగా ఏప్రిల్ నుంచి జూన్ మధ్య వేసవి తాపానికి బీర్లకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. అయితే ఈసారి గ్యాస్ లభ్యత తగ్గితే గాజు ఫర్నేస్‌లు పూర్తి సామర్థ్యంతో పని చేయలేవు. దీనివల్ల మార్కెట్‌లో బాటిళ్ల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రస్తుతం పరిశ్రమలో ఏడాదికి సుమారు 12 నుంచి 13 కోట్ల బాటిళ్ల కొరత ఇప్పటికే ఉంది. అదనంగా అల్యూమినియం ధరలు కూడా 15% పెరగడంతో బీర్ క్యాన్ల ధరలు కూడా పెరగవచ్చు. ఇక డిమాండ్ ఎక్కువగా ఉన్న పీక్ సీజన్‌లో సరఫరా తగ్గితే వినియోగదారులు తమకు నచ్చిన బ్రాండ్లు దొరక్క ఇబ్బంది పడక తప్పదు.ఈ గండం నుంచి గట్టెక్కేందుకు కొన్ని కంపెనీలు ముందస్తుగా ప్లాన్ చేస్తున్నాయి. ఉదాహరణకు ‘రాడికో ఖైతాన్‘ వంటి కంపెనీలకు సొంత పవర్ ప్లాంట్లు ఉండటం వల్ల ఇంధన ధరల అస్థిరత నుంచి కొంత ఊరట లభిస్తోంది. అలాగే ‘అలైడ్ బ్లెండర్స్‘ తమ వద్ద ఒకటిన్నర నెలలకు సరిపడా బాటిళ్ల స్టాక్ ఉందని చెబుతోంది. ఇక ఏదేమైనా, అంతర్జాతీయ పరిణామాలు చక్కబడకపోతే మాత్రం సామాన్యుడి జేబుకు చిల్లు పడటం ఖాయం. ఒకవైపు పెరుగుతున్న ఎండలు, మరోవైపు మండుతున్న మద్యం ధరలతో ఈ వేసవి మందుబాబులకు కాస్త గట్టి పరీక్షే పెట్టబోతోంది. ఏది ఏమైనా పెరుగుతున్న ధరల కారణంగా మందుబాబులు ఇప్పుడు మద్యం తాగాలంటేనే భయపడే స్టేజికి వచ్చేస్తున్నారు అనడంలో సందేహం లేదు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ | శనివారం | 4 | 2026
జనరల్ న్యూస్ 03

# తెలంగాణ జిల్లాల్లో అపార్ట్‌మెంట్ల నిర్మాణం?

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 03**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో అర్హులైన ప్రతి ఒక్క రికి సొంతింటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సొంత జాగా ఉండి అర్హులైన వారికి ప్రభుత్వం మూడు విడతల్లో రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ఈ పథకంలో భాగంగా ఇప్పటికే లక్షకుపైగా ఇళ్లు గృహప్రవేశాలు పూర్తి అయ్యాయి. చాలా ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. అయితే, జూన్ నాటికి మరో లక్ష ఇళ్లను పూర్తి చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతు న్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో స్థలాల లభ్యత ఉన్నచోట ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు దారులకోసం స్టిల్ట్+9, స్టిల్ట్+5, జీ+3 అంతస్తుల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించాల ని గృహనిర్మాణ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. సుమారు 415 నుంచి 500 చదరపు అడుగుల మధ్యలో రెండు పడకల గదుల ఇళ్లు ఉండేలా ఆకృ తులను రూపొందించను న్నారు. ఇందుకోసం ఇప్ప టికే హైదరాబాద్ పరిధిలో ఐదు మురికి వాడలను.. వాంబే, ఈడబ్ల్యూఎస్ పథకాల కింద నిర్మించి శిథిలావస్థకు చేరిన మరో 12 కాలనీలను అధికారు లు గుర్తించారు.స్టిల్ట్ పద్ధతిలో నిర్మించే బహుళ అంతస్తుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌లలో గదులు ఉండవు. ఇక్కడ వాహనాల పార్కింగ్, వాణిజ్య సముదాయాల గదులను నిర్మిస్తారు. జీప్లస్3 విధానంలో మాత్రం గ్రౌండ్ ఫ్లోర్‌లో గదులను నిర్మించి ఇస్తారు. ఎకరానికి స్టిల్ట్ ప్లస్ 9 అంతస్తుల్లో



200 నుంచి 220 ప్లాట్లు, స్టిల్ట్ ప్లస్ 5 అంతస్తుల్లో 150 నుంచి 200 ప్లాట్లు, జీప్లస్3 విధానంలో 120 నుంచి 150 ప్లాట్లు నిర్మించ డానికి సాధ్యమవుతోంది.హైదరాబాద్ నగరంతో పాటు హైదరాబాద్ శివారు జిల్లాలైన మేడ్చల్ జిల్లాలో 28 ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను అధికారులు గుర్తించారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఇక్రిశాట్ వద్ద ఐదు ఎకరాలు, మార్క్స నగర్ లో ఆరు ఎకరాల్లో, లక్డారంలో 130 ఎకరాల్లో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోం ది. అంతేకాక.. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం, అదిలా బాద్ జిల్లా కేంద్రాల్లోసైతం స్టిల్ట్ పద్ధతిలో ఇళ్లను నిర్మించి అర్హులైన పేదలకు అందజేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఇక ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్ లోనే! వివిధ శాఖల సర్వీసులన్నీ వాట్సాప్‌తో లింక్

**ఇప్పటికే మీ సేవ సర్వీసులు, టెన్త్, ఇంటర్ హాల్ టికెట్స్ కూడా ఇష్యూ**
**త్వరలోనే పలు పథకాలకూ ప్లాన్**
**రాష్ట్ర స్థాయి రిక్రూట్‌మెంట్ బోర్డుల హాల్ టికెట్స్ ఇచ్చేలా ఏర్పాట్లు**
**ఒక్క నంబర్ 80969 58096 సేవ్ చేసుకుంటే చాలంటున్న ఆఫీసర్లు**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 03**

డిజిటల్ విప్లవంతో ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకే తీసుకువచ్చేలా రాష్ట్ర సర్కార్ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మీ సేవ సౌకర్యలు, ఇంటర్, పది పరీక్షల హాల్ టికెట్లును వాట్సాప్ లో అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం.. ఒక్కొక్కటి వివిధ శాఖల సర్వీసులను కూడా వాట్సాప్కు లింక్ చేస్తోంది. దీంతో ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సర్వీసు లింక్ ఒక్క వాట్సాప్ మెసేజ్తో ప్రత్యక్షం కానుంది. రాష్ట్ర స్థాయి రిక్రూట్‌మెంట్ బోర్డులు కూడా భవిష్యత్తులో ఈ మార్గాన్ని అనుసరించేలా ప్రణాళికలు జరుగుతున్నాయి. దీంతో అటు ఇంటర్నెట్ సెంటర్లు, మీ సేవ కేంద్రాల చుట్టూ తిరిగే పని లేకుండా కేవలం ఒక్క వాట్సాప్ మెసేజ్‌తో పనులు చక్కబెట్టుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.దీని కోసం ప్రత్యేకంగా 80969ం 58096 అనే నంబర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి సేవలను కేంద్రీకృతం చేశారు. గతంలో వివిధ విభాగాలకు వేర్వేరుగా ఉన్న పోర్టళ్ల గందరగోళానికి స్వస్తి పలుకుతూ ఈ ఏకీకృత విధానాన్ని తెచ్చారు. ప్రజా ఫిర్యాదుల నుంచి సర్టిఫికెట్ల వరకు అన్నింటినీ ఒకే గొడుగు కిందకు చేర్చి విప్లవాత్మక మార్పులు తెస్తున్నారు. ఇది కేవలం సమాచారం కోసమే కాకుండా ప్రత్యక్ష సేవలు పొందే వేదికగా మార్చారు.

ప్రభుత్వ సందేశాలు, అలర్ట్స్ కూడా..

ఇటీవలే వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను కూడా ఈ వాట్సాప్ నంబర్ ద్వారా జారీ చేశారు. కేవలం రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ, పేరు ఎంటర్ చేయగానే సెకన్ల వ్యవధిలో పీడీఎఫ్ రూపంలో హాల్ టికెట్ డౌన్‌లోడ్ అయింది. సాంకేతిక లోపాలు తలెత్తకుండా అత్యంత పటిష్టమైన సెక్యూరిటీ ప్రమాణాలతో ఈ డేటాను అనుసంధానం చేశారు. రాష్ట్ర స్థాయి రిక్రూట్‌మెంట్ బోర్డులు కూడా భవిష్యత్తులో ఈ మార్గాన్ని అనుసరించేలా ప్రణాళికలు జరుగుతున్నాయి.కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా ఫలితాలను సైతం ఇదే నంబర్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు కల్పించనున్నారు. ఇప్పటివరకు లక్షలాది మంది ఈ నంబర్‌ను సేవ్ చేసుకుని తమ అవసరాల కోసం వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ సందేశాలు, అలర్టు కూడా ఇకపై అధికారికంగా ఇదే వాట్సాప్ ఖాతా ద్వారా పౌరులకు




చేరువవుతాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ విధానం ద్వారా మీ సేవ పోర్టల్‌లో లభించే దాదాపు అన్ని సేవలను పొందవచ్చు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల స్థితిగతులను తెలుసుకోవడం నుంచి మున్సిపల్ పన్నుల చెల్లింపు వరకు సాధ్యమవుతుంది.వీటితో పాటు రెవెన్యూ, విద్యుత్, పౌరసరఫరాలు వంటి కీలక శాఖల సమాచారాన్ని అరచేతిలో ఉంచుకునే వీలు కల్పించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులే ప్రభుత్వంతో సంభాషించే అవకాశం ఉంటుంది. కేవలం 'హాయ్' అని మెసేజ్ పంపితే చాలు వివిధ ఆప్షన్లతో కూడిన మెనూ ప్రత్యక్షమై మార్గనిర్దేశం చేస్తుంది. దీంతో సమయం ఆదా అవ్వడమే కాకుండా ప్రభుత్వ యంత్రాంగంపై పని ఒత్తిడి కూడా గణనీయంగా తగ్గుతుంది. అవినీతికి తావు లేకుండా ప్రతి అప్లికేషన్ ట్రాకింగ్ విధానం ద్వారా వేగంగా పనులు పూర్తయ్యేలా చూస్తున్నారు.

వన్ స్టాప్ షాప్' మాదిరిగా..

వచ్చే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటినీ ఈ వాట్సాప్ చాట్‌బాట్‌కు అనుసంధానం చేయనున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవడం, అర్హతను తనిఖీ చేయడం సులభం కానుంది. రేషన్ కార్డుల జారీ, పెన్షన్ల వివరాలు కూడా లబ్ధిదారులు తమ మొబైల్ నుంచే నిశితంగా పరిశీలించవచ్చు. ప్రభుత్వం నుంచి అందే నగదు బదిలీ సమాచారం కూడా ఎప్పటికప్పుడు మెసేజ్ రూపంలో వచ్చేలా ప్లాన్ చేశారు. ప్రతి పౌరుడికి ఒకే నంబర్‌తో అన్ని సేవలు అందేలా 'వన్ స్టాప్ షాప్' విధానాన్ని అమలు చేస్తున్నారు. డిజిటల్ అసిస్టెంట్ తరహాలో ఈ వాట్సాప్ నంబర్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందిస్తుంది.

# 1-9 తరగతుల ఎస్ఏ పరీక్షల తేదీల మార్పు

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 03**

ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు జరగాల్సిన సమ్మేటివ్ అసెస్మెంట్ (ఎస్ఏ-2) పరీక్షల తేదీలు మారాయి. వాస్తవానికి ఇవి ఈనెల 10 నుంచి 20వరకు జరగాల్సి ఉంది.అయితే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) పరీక్షలు ఉండటంతో ఎస్ఏ పరీక్షలన్నీ 2రోజుల ముందు నిర్వహిస్తామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 8న ప్రారంభమై 18న ముగుస్తాయని ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటో తరగతి నుంచి 7వ తరగతికి సంబంధించిన పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 11-30వరకు జరుగుతాయన్నారు. 8వ తరగతి పరీక్షలు 9 గంటల నుంచి 11-45వరకు, 9వ తరగతి పరీక్షలు 9 గంటల నుంచి 12 వరకు జరుగుతాయని ఆయన తెలిపారు.



# విజయవాడ -టూ- హైదరాబాద్ కు కొత్త విమాన సర్వీసులు

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 03**



తెలుగు రాష్ట్రాల ప్రజలకు విమానయాన సంస్థ శుభవార్త అందించింది, విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్‌కు రెండు కొత్త విమాన సర్వీసులు నడప నున్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ నెల 10 నుంచి ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థ ఈ రెండు సర్వీసులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త విమాన సర్వీస్ హైదరాబాద్‌లో ఉదయం 6.05 గంటలకు బయల్దేరి ఉదయం 7.10 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది అన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో విజయవాడ నుంచి ఉదయం 07:30 గంటలకు బయలుదేరి ఉదయం 08:40గంటలకు హైదరాబాద్‌కు వెళుతుంద న్నారు.ఈనెల 17 నుంచి ఫ్లై-91 ఎయిర్ లైన్స్ సంస్థ కు చెందిన మరో సర్వీసు హైదరాబా ద్-విజయవాడ మధ్య అందబాటులోకి వస్తుందని లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ విమానం 10:10 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి.. ఉదయం 10:30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుం టుందని ప్రకటించారు. ఈ రెండు సర్వీసుల్లో విమాన ఛార్జీలు రూ.4వేల నుంచి రూ.8 వేల మధ్య ఉంటా యని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఈ రెండు విమాన సర్వీసుల్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు ప్రజలకు విమానయానాన్ని మరింత చేరువచేయడం తో పాటు.. ప్రధాన నగరాల మధ్య విమానయాన అనుసంధానానికి ఉడాన్ పథకం ఎంతో దోహదపడు తుందన్నారు. రాష్ట్రంలోని కడప, కర్నూలు విమానాశ్రయాలను ఉడాన్ ఫథకం కింద అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా ముగిసిన హనుమాన్ చిన్న జయంతి వేడుకలు!

**మన దునియా,జగిత్యాల జిల్లా:ఏప్రిల్ 03**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు అంజన్న ఆలయాలకు బారులు తీరి పూజలు చేశారు. హైదరా బాద్‌లోని కర్మాన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానంలో తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, అలంకరణ లు, అర్చనలు నిర్వహించా రు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధి కారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.పల్లె, పట్టణం, నగరం అనే తేడా లేకుండా రాష్ట్రవ్యా ప్తంగానూ హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవోపేతంగా జరిగాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట ఆలయం లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర గ్రామాల భక్తులు ఆంజనే య స్వామిని దర్శనం చేసుకుని ఆశీస్సులు అందుకున్నారు.

కాషాయ రంగు మయమైన కొండగట్టు!

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అంజన్న స్వామి దేవస్థానంలో ఈ నెల ఒకటి నుంచి నిర్వహించిన చిన్న జయంతి ఉత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగాయి మూడు రోజులపాటు సాగిన ఈ వేడుకలు చివరి రోజున మరింత ఉత్సాహంగా ముగిశాయి. తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి మాత్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా వేలాది మంది భక్తు తరలివచ్చి స్వామివారి దర్శనం కోసం గంటలు తరబడి క్యూ లైన్ లో నిలబడ్డారు. చివరి రోజున దేవస్థానంలో మాల విరమణ చేశారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది జై శ్రీరామ్,జై హనుమాన్, నినాదాలతో ఆలయ ప్రాంతం మార్మోగింది, అంజన్న స్వాములు భక్తితో తమ మొక్కులు చెల్లించుకున్నారు. నిర్మల్ జిల్లాలోని శ్రీ ఆంజ నేయ స్వామి ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. ఉదయం నుంచి స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నా రు. వేకువజామున సుప్ర భాత సేవ అనంతరం స్వామి విగ్రహాలకు పంచా మృతాలతో అభిషేకాలు చేపట్టి తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించా రు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో హను మాన్ జయంతి సందర్భం గా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవా లయం భీమేశ్వర స్వామి ఆలయంలోని ఆంజనేయ స్వామి సన్నిధిలో శాంతి వేద మంత్రములతో మహా భిషేకం చేశారు. భీమేశ్వర స్వామిని హనుమాన్ దీక్షా స్వాములు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదిలాబాద్ జిల్లాలో హనుమాన్ జన్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. పట్టణంలోని రామ్‌నగర్ హనుమాన్ ఆలయానికి భక్తులు పోటెత్తారు. శౌర్యానికి, నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపమైన హనుమం తుడిని దర్శించుకున్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ప్రపంచ వస్త్ర రంగ పటంలో తెలంగాణ : సీఎం రేవంత్ రెడ్డి!

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 03**



తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా అగ్రపథాన నిలిపేందుకు పారిశ్రామిక వేత్తలు కలిసి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్ లో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‘లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టెక్స్ టైల్ రంగ ప్రముఖు లకు స్వాగతం పలుకుతూ తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనీకతను పంచుకున్నా రు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి కావాల్సిన అన్ని వసతులు, సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూనే పారిశ్రామిక అభివృద్ధిని పరుగులు తీయిస్తామని పేర్కొన్నారు. వస్త్రాల రూపకల్పనలో భారతదేశానికి ఉన్న గొప్ప చరిత్రను రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. టెక్స్‌టైల్స్ అనేది కేవలం ఒక పరిశ్రమ మాత్ర మే కాదు.. అది చేనేత కార్మికుల జీవితం. తెలంగా ణను దక్షిణాసియాలోనే టెక్స్‌టైల్స్ క్యాపిటల్‘గా తీర్చిదిద్దుతాం అని ఆయ న ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, భవిష్యత్తులోనూ అదే జోరు కొనసాగిస్తామని చెప్పారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలోనే అత్యుత్తమ ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా ఎదిగిందని సీఎం కొనియా డారు. చిత్ర పరిశ్రమకు తమ ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి ప్రోత్సాహం ఉంటుందని వెల్లడించారు. పారిశ్రామికవేత్తలు, పెట్టుబ డిదారులు ‘తెలంగాణ రైజింగ్‘లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# లక్ష్మీదేవి గుడిని పట్టించుకోని ఈవో

**ఆలయ నిధులు దుర్వినియోగం**

**మండిపడుతున్న చింతగూడ గ్రామస్థులు**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి శరత్ ఏప్రిల్ :03.**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మీదేవి దేవస్థానం నిర్వహణలో ఆలయ ఈవో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. భక్తుల నుండి ప్రతీఏటా లక్షలాది రూపాయల విరాళాలు కానుకలు వస్తున్నా ఆలయ ఈవో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని గ్రామసభలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు ఈవో పనితీరుకు వ్యతిరేకంగా గలమెత్తారు. ఆలయ నిధుల నుండి గ్రామాభివృద్ధికి వాటా కేటాయించాలని ముక్తకంఠంతో గ్రామస్థులంతా గ్రామసభలో నినదించారు. గత కమిటీ పదవీకాలం ముగిసి రెండేళ్ల కాలం గడుస్తున్నా ఆలయ కమిటీని ఏర్పాటు చేయకపోవడం శోచనీయం, సిగ్గుచేటు అని గ్రామ ప్రజలు మండిపడ్డారు.

ఈవోను సస్పెండ్ చేయాలి. –మేకల అక్షయ్ కుమార్ 2వ వార్డు సభ్యులు చింతగూడ గ్రామ పంచాయతీ చింతగూడ లక్ష్మీదేవి ఆలయ ఈవో చట్టాలను ఉల్లంఘిస్తున్నాడు. ఆలయ ఆదాయం లెక్కలు సమాచార హక్కు చట్టం ప్రకారం అడిగినా, దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఆదేశించినా గ్రామ ప్రజలకు బహిరంగంగా వెల్లడించడం లేదు. గ్రామపంచాయతీ గ్రామసభలకు వచ్చి గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వాలని కోరినా పట్టించుకోకుండా గ్రామసభలకు గైర్హాజరు అవుతున్నాడు. ఆలయ అభివృద్ధి పట్ల, పారిశుధ్య నిర్వహణపట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ ఆలయ ప్రతిష్టను దిగజారుస్తున్నాడు. విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న ఆలయ ఈవో ను తక్షణమే సస్పెండ్ చేయాలని గ్రామ ప్రజాప్రతినిధిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

# నిర్మల్ జిల్లాలో పురుగుల మందు తాగిన సర్పంచ్..

**ఆస్పత్రికి తీసుకెళ్తుండగా రోడ్డు ప్రమాదం**

**మన దునియా ప్రతినిధి శరత్ ఏప్రిల్:03.**




నిర్మల్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కడెం మండలం మాసాయిపేట గ్రామ సర్పంచ్ లహరి ఆత్మహత్యాయత్నం చేయడం.. ఆపై ఆసుపత్రికి తరలిస్తుండగా జరిగిన ప్రమాదంలో ఆమె ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా కలకలం రేపుతోంది. మాసాయిపేట సర్పంచ్ లహరి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే కారులో ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. లహరిని తీసుకువెళ్తున్న కారు వేగంగా వెళ్తూ మార్గమధ్యలో అదుపు తప్పింది. రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రాక్టర్ నాగళ్లను కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో కారు తీవ్రంగా దెబ్బతినగా.. లహరి పరిస్థితి మరింత విషమించింది. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ మార్గమధ్యలోనే ఆమె ప్రాణాలు విడిచారు. ఒకే రోజు అటు ఆత్మహత్యాయత్నం, ఇటు రోడ్డు ప్రమాదం జరగడంతో మాసాయిపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. సర్పంచ్ లహరి ఆత్మహత్యాయత్నానికి గల కారణాలేంటి? ప్రమాదం ఎలా జరిగింది? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# పెట్రోల్ ధర పెంచరు ఎన్నికలయ్యే వరకూ!

**మన దునియా,హైదరాబాద్,ఏప్రిల్ 03**



పెట్రోల్, డిజిట్ ధరలు పెరగవు అని కేంద్రం భరోసా ఇచ్చింది. నిజమే పెరగవు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయ్యే వరకూ పెరగవు. కొరత కూడా రాకుండా చూసుకుంటారు. కానీ ఎన్నికలు అయిన తర్వాత మాత్రం బాదకుండా ఉండరు. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు మండిపోతున్నాయి. కేంద్రం తాను వసూలు చేస్తున్న పన్నులను కూడా తగ్గించుకుంది. ఈ భారాన్ని ఎంతో కాలం మోయలేదు. ఎన్నికలు అయిపోయే సమయానికి యుద్ధం ఆగిపోయి..క్రూడాయిల్ ధరలు సగానికి పడిపోతే.. అప్పుడు మాత్రమేడ ఈ ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. ఇక్కడ ధరలు పెంచకపోవడానికి కారణండ ఒక్కటే కనిపిస్తోంది..అది ఐదు రాష్ట్రాల ఎన్నికలు.

**ఎన్నికల వరకూ వరించనున్న కేంద్రం**

దేశంలో రాష్ట్రాల ఎన్నికలు , సార్వత్రిక ఎన్నికలు ఉన్నప్పుడు చమురు కంపెనీలు ధరల పెంపునకు విరామం ఇవ్వడం ఒక అలిఖిత సంప్రదాయంగా మారింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు వంద డాలర్లు దాటిపోయినా దేశీయంగా ధరలు స్థిరంగా ఉండటం వెనుక కేవలం రాజకీయ ప్రయోజనాలే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం కేంద్రం ఎక్సైజ్ సుంకాలను కొంత మేర తగ్గించి ధరలను అదుపులో ఉంచే ప్రయత్నం చేస్తోంది. అయితే, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా రేట్లను సవరించకపోవడం వల్ల భారీగా నష్టాలను మూటగట్టుకుంటున్నాయి.

**ఎన్నికయ్యాక పెంపు ఖాయం !**

ఈ నష్టాన్ని భరించడానికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు లేదా పన్ను రాయితీలు ఎంతో కాలం కొనసాగవు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన మరుక్షణమే, ఈ స్తంభన తొలగిపోయి, చమురు సంస్థలు తమ నష్టాలను పూడ్చుకోవడానికి ఏకమొత్తంలో ధరలను పెంచే ప్రమాదం ఉంది. గతంలో కూడా ఎన్నికల తర్వాత లీటరుకు 5 నుండి 10 రూపాయల వరకు పెరిగిన సందర్భాలను మనం చూశాం. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఒకవేళ యుద్ధం ముగిసి, ముడి చమురు సరఫరా సాధారణ స్థితికి వచ్చి, ధరలు బ్యారెల్‌కు 60–70 డాలర్లకు పడిపోతే తప్ప.. ఎన్నికల తర్వాత పెట్రో మంట నుండి సామాన్యుడికి విముక్తి లభించదు. ప్రస్తుతం కనిపిస్తున్న పరిస్థితులు అంత ఆశాజనకంగా లేవు.

**ఎన్నికలయ్యే వరకూ కొరత రాదు.. ధరలు పెరగవు**

ముడి చమురు దిగుమతులపై 85 శాతానికిపైగా పైగా ఆధారపడే మన దేశానికి, అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకులు ఎప్పుడూ పెను సవాలే. ప్రస్తుత ధరల స్థిరత్వం అనేది కేవలం ఎన్నికల వరమే . ఓటింగ్ ముగిశాక ధరల బాదుడు తప్పదని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తన పన్నుల ఆదాయాన్ని వదులుకోలేక, అటు చమురు సంస్థల నష్టాలను భరించలేక చివరకు ఆ భారాన్ని ప్రజల పైనే వేసే అవకాశం ఉంది. కాబట్టి, ఇప్పుడు కనిపిస్తున్న ఈ ప్రశాంతత.. ఎన్నికల తర్వాతి ధరల సునామీకి సంకేతం మాత్రమే అని గ్రహించాలి.

# ప్రభుత్వానికి ప్రజలకు వారధులు..జర్నలిస్టులే..!

**జర్నలిస్టుల సమస్యల పై నడుం బిగించిన టీడబ్ల్యూజేఎఫ్**

**సంగెం‘టీడబ్ల్యూజేఎఫ్‘నూతన కమిటీ ఎన్నిక**

**సంగెం,ఏప్రిల్03( మన దునియా):**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(౹ఔజీఫ్)నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్ అన్నారు.శుక్రవారం సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంగెం మండల నూతన కార్యవర్గం:

అధ్యక్షులు:సదిరం కుమారస్వామి

కార్యదర్శి:వేల్పుల అనిల్

కోశాధికారి: మచ్చిక వీరస్వామి

**జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి:**

సమాజంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని,ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే క్రమంలో జర్నలిస్టులు అనేక ఒత్తిళ్లను,సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి జర్నలిస్టులందరూ ఒకే తాటిపైకి రావాలని అశోక్ పిలుపునిచ్చారు.

**ప్రభుత్వానికి డిమాండ్:**

అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని,వారి హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం టీడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు,జిల్లా కోశాధికారి గాయపు రాజురెడ్డి,జర్నలిస్టులు ఐతే కుమార్,సిద్ద నాగరాజు,బాషిపాక రాములు,వేల్పుల నాగరాజు,మందపురి బలరామ్,దుడ్డె చిరంజీవి,మేట్టుపల్లి ఏలియా తదితరులు పాల్గొన్నారు

# జ్యుడీషియల్ అధికారుల నిర్బంధంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 03

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ..ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) విధుల్లో ఉన్న జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించిన ఘటనపై సుప్రీంకోర్టు గురువారం నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) లేదా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)తో దర్యాప్తు చేపట్టాలని ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. బెంగాల్‌లో ప్రతి ఒక్కరూ రాజకీయ భాషే మాట్లాడుతున్నారని విచారణ సందర్భంగా భారత ప్రధానన్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ సూర్యకాంత్ అసహనం వ్యక్తం చేశారు. ‘తప్పు ఎవరు చేస్తున్నారో మాకు తెలియదనుకుంటున్నారా? ఈ ఘటనను తెల్లవారుజామున 2 గంటల వరకు పర్యవేక్షిస్తూనే ఉన్నా. ఇది చాలా దురదష్టకరం’ అని ఆయన అన్నారు. ఈ ఘటనపై పలువురు రాష్ట్ర అధికారులకు న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. జ్యుడీషియల్ అధికారుల భద్రత కల్పించడంతో పాటు ‘సర్’ ప్రక్రియకు ఆటంకం కలగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

అసలేం జరిగిందంటే..

ఎస్ఐఆర్ పేరుతో పెద్దఎత్తున ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మాల్దా జిల్లాలో బుధవారం ఆందోళనలు జరిగాయి. ఇక్కడ సర్ విధుల్లో ఉన్న ఏడుగురు జ్యుడీషియల్ అధికారులను సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఆందోళనకారులు నిర్బంధించారు. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత అక్కడికి చేరుకొని అధికారులను రక్షించారు. అడ్డుకున్న ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. నిర్బంధానికి గురైన వారిలో ముగ్గురు మహిళా అధికారులు కూడా ఉన్నారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ ఈ విషయంలో తాను చేసేదేమీ లేదని తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిశానిర్దేశంలో కీలుబొమ్మగా నడుస్తున్న ఎన్నికల సంఘమే ప్రస్తుతం రాష్ట్రంలో పాలనా వ్యవహారాలు చూస్తోందని, ఈ ఘటనలకు ఇసిదే బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.



# హన్మకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక దాడులు భారీ అవినీతి బట్టబయలు








**మన దునియా,హనుమకొండ జిల్లా:ఏప్రిల్ 03**

హనుమకొండ జిల్లా వరంగల్ ఆర్.ఓసబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు భారీ అవినీతి వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చాయి. ఏప్రిల్ 2న నిర్వహించిన ఈ దాడుల్లో అనేక కీలక విషయాలు బయటపడ్డాయి.తనిఖీల సమయంలో కార్యాలయంలో అనుమతి లేకుండా తిష్టవేసిన 20 మంది దళారులు/డాక్యుమెంట్ రైటర్లను గుర్తించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి లెక్కల్లో చూపని రూ.47,450 నగదు, అలాగే 70 రిజిస్ట్రేషన్‌కు సంబంధించినవి కాని పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.దళారుల మొబైల్ ఫోన్లను పరిశీలించగా, సబ్ రిజిస్ట్రార్ అధికారులు జమలాపురం రామనరసింహారావు (రా=వా-×), దావులూరి ఆనంద్ (రా=వా-××) లతో జరిగిన వాట్సాప్ చాట్‌లు వెలుగులోకి వచ్చాయి. వీటి ఆధారంగా గత ఏడాది కాలంలో ఫోన్‌పే ద్వారా దాదాపు రూ.42,03,125 (42లక్షలు) లంచాల రూపంలో లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించారు.ఇంకా, కార్యాలయంలో 204 డెలివరీ చేయని రిజిస్టర్డ్ పత్రాలు అధికారుల వద్దే ఉండటం గమనార్హం. ఇది విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి ఉదాహరణగా అధికారులు పేర్కొన్నారు.ఇదే సమయంలో సబ్ రిజిస్ట్రార్ల నివాసాల్లో నిర్వహించిన సోదాల్లో రూ.24,61,540 నగదు, సుమారు 819.5 గ్రాముల బంగారం, 2.6 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా, కపిల్ చిట్స్‌లో రూ.30,10,000 విలువైన ఫిక్స్డ్ డిపాజిట్లు కూడా గుర్తించారు.తనిఖీల సందర్భంగా మరికొన్ని అక్రమాలు బయటపడినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించి, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.నేటిధాత్రి, హన్మకొండ. ప్రజలు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల నుండి లంచం డిమాండ్‌కు గురైతే, ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.


Press Note No. 48 Date: 03.04.2026.

**Surprise Check at Sub-Registrar Office, Warangal (R.O), Hanumakonda District**

On 02.04.2026, a surprise check was conducted by the Anti-Corruption Bureau, Warangal Range at the Sub-Registrar Office, Warangal (R.O), Hanumakonda District.

- During the searches, 20 unauthorized agents/document writers were found present in the office. An unaccounted amount of Rs.47,450/- was seized along with 70 unregistered documents.
- On verification of mobile phones belonging to the document writers revealed several WhatsApp chats between SRO-I: Sri Jamalapuram Ramanarsimha Rao and SRO-II: Sri Davuluri Anand, indicating PhonePe transactions with document writers amounting to approximately **Rs.42,03,125/-** over the past year.
- It was also found that 204 undelivered registered documents were in the

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్.. ఈ నెల 13న బీఆర్ఎస్‌లో చేరనున్న జీవన్ రెడ్డి

**మన దునియా,కరీంనగర్ జిల్లా: ఏప్రిల్ 03**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో పెను మార్పు చోటుచేసుకోబోతోంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి తెరపడింది.ఆయన అధికారికంగా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 13వ తేదీన జీవన్ రెడ్డి తన అనుచరులతో కలిసి గులాబీ కండువా కప్పుకోనున్నారు.ఈ రాజకీయ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. పార్టీ మార్పు ప్రక్రియలో భాగంగా ఈ నెల 7వ తేదీన కీలక పరిణామం చోటుచేసుకోనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా జీవన్ రెడ్డి నివాసానికి వెళ్తారు. పార్టీలోకి రావాలని ఆయనను సాదరంగా ఆహ్వానిస్తారు. కేటీఆర్ పర్యటనతో జగిత్యాల నియోజకవర్గంలో రాజకీయ సందడి మొదలుకానుంది.జీవన్ రెడ్డి చేరికతో జగిత్యాల కోటలో బీఆర్ఎస్ బలం రెట్టింపు అవుతుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఆయన వంటి అనుభవజ్ఞుడైన నాయకుడు రావడం వల్ల ఉమ్మడి జిల్లాలో పార్టీకి కొత్త ఊపిరి పోసినట్లవుతుందని గులాబీ నేతలు లెక్కలు వేస్తున్నారు. కేవలం చేరికతోనే ఆగకుండా.. జీవన్ రెడ్డికి ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ అపూర్వ ఘట్టం ముగిసిన వెంటనే జగిత్యాలలోనే పార్టీ ప్లీనరీ నిర్వహించాలని బీఆర్ఎస్ అధిష్టానం ఆలోచిస్తోంది. ప్లీనరీ ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడమే కాకుండా ప్రతిపక్షాలకు గట్టి హెచ్చరిక పంపాలని గులాబీ బాస్ భావిస్తున్నారు. జగిత్యాల వేదికగా జరిగే ఈ భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరింత సుస్థిరం చేసుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్‌లో దశాబ్దాల కాలం పనిచేసిన జీవన్ రెడ్డి నిర్ణయం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు.



# మేడారం లో 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి దారావత్ దేవా నాయక్ డిమాండ్**

**తాడ్వాయి ఏప్రిల్ 03: మన దునియా న్యూస్**

మేడారం ప్రాంతం లో వంద పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలి అని టీడీపీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ దారావత్ దేవా నాయక్ ప్రభుత్వం ని డిమాండ్ చేశారు మేడారం జాతర కు వందల కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నారు కానీ అభివృద్ధి లేదు మొత్తం అవినీతి జరుగుతుంది అని ప్రజలకు శాశ్వతం గా ఉండే విదంగా ప్రభుత్వం దృష్టి పెట్టాలి అని మేడారం ప్రాంతం లో హాస్పిటల్ ఏర్పాటు చేస్తే మేడారం చుట్టు ప్రక్కల ఉన్న మండలంలలోని గ్రామాలలో ఉన్న ప్రజలకు ఉపయోగపడుతుంది అని ప్రభుత్వం ఇప్పటికి అయినా దృష్టి పెట్టి మేడారం ప్రాంతం లో 100 పడకల హాస్పిటల్ మంజూరు చేయాలి అని కోరారు సరైన నాయకుడు లేకపోతే ఇలానే ఉంటది అని విద్యా వైద్యం మీద నాయకులకు చిన్నచూపు అని వంద పడకల హాస్పిటల్ కోసం ముందు ముందు పోరాటం చేస్తాం అని తెలిపారు



## విద్యుత్ షాక్ తో మూగజీవాలు మృతి

**మన దునియా ప్రతినిధి ఏప్రిల్ 03**



విద్యుత్ ఘాతుకానికి గురై ఐదు పశువులు మృతి సంఘటన వేలేరుపాడులో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు, ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని శివకాశిపురం గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాసరావు శుక్రవారం పశువులను పొలంలో మేత మేపి సాయంత్రం గ్రామ సమీపంలోని సబ్ స్టేషన్ ఎదుట ఉన్న పశువుల పాకలో కట్టేసేందుకు పశువులను తోలుతున్న వెళుతున్న సమయంలో 11 కె.వి విద్యుత్ లైన్ తీగలు ఈదురుగాలులకు తెగి పశువుల మీద పడటంతో ఐదు పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి. పశువులను మేపుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నామని, ముందే పంటలు పండక అప్పుల పాలు అయ్యి ఇబ్బందులు పడుతున్న తరుణంలో విద్యుత్ ఘాతుకం వల్ల లక్ష డెబ్బై వేల రూపాయల విలువగల ఐదు పశువులను కోల్పోవడం జరిగిందని ప్రభుత్వం, విద్యుత్ శాఖ ద్వారా కానీ ఐటిడిఎ ద్వారా కానీ బాధిత రైతుకు న్యాయం చేసి ఆర్థిక సాయం అందించి తమను ఆదుకోవాలని బాదిత రైతు ప్రభుత్వాన్ని కోరారు.

## మళ్ళీ ఆడపిల్లేనని... భార్య, ఇద్దరు కూతుళ్లను స్విమ్మింగ్ పూల్‌లో తోసి హత్య చేసిన కిరాతకుడు

**మన దునియా,వరంగల్ జిల్లా: ఏప్రిల్ 03**



హనుమకొండ జిల్లా, ఐనవోలు మండలం, పున్నేలులో మానవత్వాన్ని మరిచిన దారుణ ఘటన చోటుచేసుకుంది. మళ్ళీ ఆడపిల్ల పుడుతుందనే అనుమానం, అబార్షన్‌కు భార్య అంగీకరించలేదనే కోపంతో భర్త అజారుద్దీన్ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది.మూడు నెలల గర్భిణిగా ఉన్న భార్యను, తన ఇద్దరు కుమార్తెలను సొంత స్విమ్మింగ్ పూల్‌లో తోసి హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అనంతరం ఈ ఘటనను ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు సమాచారం.ఈ దారుణానికి పాల్పడే ముందు స్విమ్మింగ్ పూల్ వద్ద ఉన్న సీసీ కెమెరాలను ఆఫ్ చేసి, ముందస్తు ప్రణాళికతో నేరానికి దిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. భర్త అజారుద్దీన్ పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఇక మృతురాలి బంధువులు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో పున్నేలు గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.అలాగే, ఈ కేసులో లింగ నిర్ధారణ జరిగిన అనుమానంతో సంబంధిత వైద్యుల కోసం కూడా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## ఒక ప్రేమ జంట విషాదాంతం..!

**కులాలు వేరు కావడంతో అభ్యంతరం చెప్పిన పెద్దలు..!**

**తీవ్ర మనస్థాపంతో ఒకరి తర్వాత ఒకరు ప్రాణాలు తీసుకున్నారు..!**

**మన దునియా,సిద్దిపేట జిల్లా చేర్యాల ముస్త్యాల:ఏప్రిల్ 03**



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన అనుముల రాకేష్ రెడ్డి తరిగొప్పుల హారిక ఒకరినొకరు ప్రేమించుకున్నారు.. హైదరాబాద్ లో పెద్దలకు తెలియకుండా పెళ్లి కూడా చేసుకున్నారు..పెళ్లైన మూడు నెలలకు హారికను స్వగ్రామానికి తీసుకువచ్చిన రాకేష్..! అయితే పెళ్లికి అంగీకరించే ప్రసక్తే లేదని.. అమ్మాయిని వదిలేస్తేనే ఇంటికి రావాలని తేల్చిచెప్పిన రాకేష్ తల్లిదండ్రులు..దీంతో ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన హారిక..! రాకేష్ రెడ్డి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు..కౌన్సిలింగ్ తర్వాత కూడా పెళ్లికి సుముఖంగా కనిపించని తల్లిదండ్రుల వ్యవహారం.. దీంతో తీవ్ర మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రాకేష్ రెడ్డి ప్రియుడి మరణ వార్త విని తట్టుకోలేక, ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న హారిక..!

## అంబెడ్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట

**ఏటూరునాగారం అంబెడ్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు**

**ఏటూరునాగారం ఏప్రిల్ 03: మన దునియా న్యూస్**



ఏటూరునాగారం సబ్ డివిజన్ కేంద్రంలోని ఏఎస్పీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ మహాసభ వాలీబాల్ క్రీడల వాల్పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అంబేద్కర్ ఉత్సవకమిటీ కార్యనిర్వహణ అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య ఆధ్వర్యంలో ఏఎస్పి మాట్లాడుతు యువకులు క్రీడాలలో ముందుండాలి మద్యానికి బానిసలూ కావద్దు అంబెడ్కర్ ఉత్సవ కమిటీ మంచి ఆలోచనతో పెట్టడం చాలా ఆనందం యువకులను ప్రోత్సహయించి ఎక్కువ జట్లు వచ్చే విదంగా చూడండి అని మాట్లాడడం జరిగిందిఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిలాల ఎల్లయ్య అంబెడ్కర్ ఉత్సవ కమిటీ సభ్యులకు పరికి శ్రీనివాస్, ఎంపెల్లి శేంకర్, పరికి వేణు, దేపాక సతీష్ తదితరులు పాలుగోన్నారు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## కర్ణవేదన కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్

**వెంకటాపురం ఏప్రిల్ 03 మన దునియా న్యూస్**



ఈ రోజు వెంకటాపూర్ మండలం లోని నర్సింగపూర్ గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు కన్నెబోయిన సురేష్ కూతురి కర్ణవేదన కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ అదే విధంగా నర్సింగపూర్ గ్రామ సర్పంచ్ కుమార్ ఉప సర్పంచ్ గొర్రె ఓదేలు,నారిశెట్టి రమేష్,అల్లం తిరుపతి తదితరులు ఉన్నారు

## హుజురాబాద్ బంద్ ఘన విజయం

**సిరిసపల్లి డంప్ యార్డ్ రద్దు చేయాలి..!**

**ప్రజల ఆగ్రహంతో హుజురాబాద్ మూగబోయింది భారీ బైక్ ర్యాలీలతో ఉర్రూతలూగిన పట్టణం**

**“పచ్చని హుజురాబాద్‌ను డంప్ యార్డ్‌తో నాశనం చేయొద్దు” ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరిక**

**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్ కమలాపూర్,హుజురాబాద్, నియోజకవర్గం**




సిరిసపల్లి గ్రామంలో ప్రతిపాదించిన డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా పిలుపునిచ్చిన హుజురాబాద్ పట్టణ బంద్ ఘన విజయాన్ని సాధించింది. ప్రజలు, వ్యాపారులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున స్పందించి బంద్‌ను విజయవంతం చేశారు. పట్టణమంతా స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు మూసివేయడంతో హుజురాబాద్‌లో నిరసన వాతావరణం నెలకొంది. స్వచ్ఛందంగా మూసివేసిన వ్యాపార సంస్థలు బంద్ పిలుపుకు స్పందించిన వ్యాపారులు తమ దుకాణాలు, వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా మూసివేసి ప్రజల పక్షాన నిలిచారు. ప్రధాన రహదారులు ఖాళీగా కనిపించగా పట్టణం మొత్తం బంద్‌కు మద్దతు తెలిపింది. భారీ బైక్ ర్యాలీతో ఉర్రూతలూగిన హుజురాబాద్ నియోజకవర్గంలోని పరిసర గ్రామాల నుండి వేలాదిగా ప్రజలు హుజురాబాద్‌కు తరలివచ్చి భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. యువత, రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు ఒకే వేదికపై చేరి డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సిరిసపల్లి డంప్ యార్డ్‌పై ప్రజల గట్టి నిరసన కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని ప్రజలు, నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం దృష్ట్యా ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. పర్యావరణం ప్రజల ఆరోగ్యానికి ముప్పు డంప్ యార్డ్ ఏర్పాటు వల్ల వాయు, జల, నేల కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడుతుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కార్బన్ డయాక్సైడ్ వంటి విషపూరిత వాయువులు విడుదలై 20 కిలోమీటర్ల పరిధిలో ప్రజల జీవనం ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. కరోనా కంటే ప్రమాదకర పరిస్థితులు ఇలాంటి డంప్ యార్డుల వల్ల ప్రమాదకరమైన వైరస్‌లు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రజల్లో తీవ్రమైన వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే హెచ్చరించారు. పచ్చని హుజురాబాద్‌ను కాపాడాలి కాళేశ్వరం జలాలతో పచ్చగా మారిన హుజురాబాద్ నియోజకవర్గాన్ని రాజకీయ కక్ష సాధింపుతో డంప్ యార్డ్ ఏర్పాటు చేసి నాశనం చేయాలని ప్రయత్నిస్తే సహించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే జి.ఓ విడుదల చేయాలి ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సిరిసపల్లి డంప్ యార్డ్‌ను వెంటనే రద్దు చేసి సంబంధిత జి.ఓ విడుదల చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీ ఉద్యమం కొద్ది రోజుల్లో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే హుజురాబాద్ కేంద్రంగా భారీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజల కోసం పోరాటం కొనసాగుతుంది తనపై కేసులు, నోటీసులు, వేధింపులు వచ్చినా కూడా ప్రజల కోసం పోరాటం ఆగదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు కృతజ్ఞతలు బంద్‌కు మద్దతుగా నిలిచిన వ్యాపారులు, యువకులు, మహిళలు, మేధావులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. హుజురాబాద్ ప్రజల జీవన్మరణ సమస్యగా మారిన డంప్ యార్డ్ వ్యవస్థను రద్దు చేయడమే తన ఏకైక లక్ష్యమని, ప్రజల ఆకాంక్షల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తానని ఎమ్మెల్యే స్పష్టశీ చేశారు,

## కొండాపూర్ డ్రగ్స్ కేసులో బిగ్ ట్విస్ట్..!

**మన దునియా,హైదరాబాద్,ఏప్రిల్ 03:**




గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ 'క్వేక్ అరినా పబ్' డ్రగ్స్ కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. గురువారం రాత్రి పబ్‌లో 64 మందికి డ్రగ్స్ పరీక్ష నిర్వహించారు. వారిలో ఎనిమిది మందికి పాజిటివ్ వచ్చింది. ఈ రోజు.. శు క్రవారం మరోసారి ఈ ఎనిమిది మందికి డ్రగ్స్ పరీక్ష నిర్వహించారు. వారిలో ఏడుగురికి పాజిటివ్ వచ్చింది. ఒకరికి.. రిత్విక్‌కు మాత్రం నెగెటివ్ వచ్చింది. రిత్విక్‌కి కల్లు పాజిటివ్‌తోపాటు బెంజోడియాజెపైన్ పాజిటివ్ వచ్చింది. కల్లు తాగడంతోపాటు డిప్రెషన్ ట్యాబ్లెట్లు తీసుకుంటున్నట్లు రిత్విక్ వెల్లడించారు. అతడి మినహా మిగిలిన వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారు. వారికి నోటీసులు ఇచ్చి కాసేపట్లో పంపనున్నారు. ఏడుగురిలో ఎవరికీ.. గతంలో డ్రగ్స్ తీసుకున్న చరిత్ర లేదని పోలీసులు వెల్లడించారు. గురువారం డ్రై డే కావడంతో.. పబ్‌లో 10 గంటల తర్వాత లిక్కర్ సరఫరా చేసినట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. ఈ ఏడుగురిలో ఆరుగురు హైదరాబాద్‌కి చెందిన వాళ్లు కాగా.. ఒకరు మహారాష్ట్రకు చెందిన వ్యక్తి అని తెలిపారు. ఒక్కొక్కరు ఒక్కో ప్రదేశంలో డ్రగ్స్, గంజాయి తీసుకున్నట్లు పోలీసులు చెప్పుకొచ్చారు. పబ్‌లో మాత్రం వాళ్లు తీసుకోలేదని పోలీసులు అంటున్నారు. ఈ డ్రగ్స్ తీసుకున్న ఏడుగురిలో ఒకరు ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారి కుమారుడు ఉన్నారని ఈగల్ టీమ్ వెల్లడించింది. గురువారం పబ్‌లో జరిగిన ఈవెంట్‌లో దాదాపు 1500 మంది హాజరైనట్లు ఈగల్ టీమ్ విచారణలో వెల్లడైంది..

## [illegible] గిరిజనులకు కాంగ్రెస్ చేసింది గుండు

**మన దునియా,నారాయణపేట జిల్లా:ఏప్రిల్ 03**




గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మ్యె తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతర(లోక్ మసంద్ మహారాజ్ జాతర)కు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బడ్జెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు.గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో చూపించాలి.నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగింది' అని అన్నారు..

## మేడారం సమ్మక్క గద్దెల వద్ద గాయపడ్డ బాలుడి యువాన్ ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**మేడారం కట్టడాలు 1000 ఏళ్ల నిలిచిపోయే చరిత్ర అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ బాలుడి జీవితం కోల్పోయాడు**

**సిద్ధబోయిన రమేష్ కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి**

**తాడ్వాయి ఏప్రిల్ 03: మన దునియా న్యూస్**



తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో గత నెల 25వ తేదీన మేడారం గద్దెల వద్ద ప్రమాదానికి గురైన పూజారి సిద్దబోయిన రమేష్ కుమారుడు యువన్(6 సంవత్సరాలు సమ్మక్క గద్దె వద్ద ఆడుకుంటున్న సమయంలో గద్దె కు ఉన్న సైడ్ బండలు ఊడి ప్రమాదం జరిగినది వైద్య నిమిత్తం హాస్పటల్ తరలించగా బాలుడు యువన్ కాలు పూర్తిగా నుజ్జు నుజ్జు కావడంతో కాలు తొలగించిన వైద్యులు మరొక కాలు కూడా ఫ్యాక్చర్ కావడం జరిగినది బాలుడు యువాన్ పరిస్థితి చాలా బాధాకరంగా ఉందని లక్ష్మణ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు మేడారం ప్రమాదంలో గాయపడ్డ బాలుడి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు గతంలోనే ఎన్నోసార్లు బిఆర్ఎస్ పార్టీ పక్షాన అనేకసార్లు నాణ్యత లోపిస్తుందని చెప్పినప్పటికీ ప్రభుత్వం కాంట్రాక్టర్లు మంత్రులు పెడచెవిన పెట్టి కాసులు కక్కుర్తి కోసం నిరుపేద అయినా సమ్మక్క పూజారి సిద్ధబొయిన రమేష్ కొడుకు యావన్ ఒక కాలు పూర్తిగా తీసివేయగా మరొక కాలు అంగవైకల్యంలోనే ఉండడం చాలా బాధాకరమని దీనికి ప్రభుత్వం మంత్రులు పూర్తి బాధ్యత వహించాలని ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు సీతక్క గారు కళ్ళు తెరిచి మేడారంలో జరిగిన సంఘటనపై విచారణ జరిపించి సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లపై చర్య తీసుకోవాలని మరియు ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉండేందుకు మేడారం అభివృద్ధి పనులను సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించి బాధ్యులపై చర్య తీసుకొని రాబోయే రోజుల్లో ప్రమాదాలు జరగకుండా చూడాలని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏటురునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు ఎండి వాలి బాబా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటా సీపీఐ





**ములుగు లో ప్రారంభించిన సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ**

**ములుగు జిల్లా ఏప్రిల్ 03 మన దునియా**

ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ అన్నారు. శుక్రవారం ములుగు పట్టణంలో ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తో కలిసి డాక్టర్ కె నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ ప్రచారాన్ని ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి చేపడుతున్నామన్నారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను స్వయంగా అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యంగా పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గుడిసె వాసులకు పట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్ లు, సాగునీరు వంటి స్థానిక సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఆలస్యం జరుగుచున్నదని అన్నారు. దీంతో ప్రజలు హామీల అమలుపై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జును రావు సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు యండి అంజధ్ పాష, ఇంజం కొమురయ్య, ముత్యాల రాజు, బండి నర్సయ్య, వడి సారయ్య,కుమ్మరి సాగర్, జక్కుల అయిలయ్య, రాజు,బుడిమె సదయ్య, బోడ రమేష్,కొక్కుల రాజేందర్, నాసర్, మామిడి నటరాజ్,మంకిడి క్రిష్ణ, లింగమూర్తి, మర్రి స్వామి, పరంసింగ్, దర్ర గోపి,కల్తి తిరుపతి,గొంది రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

ఏప్రిల్ | శనివారం | 4 | 2026



# గుడ్ ఫ్రైడే అంటే ప్రభువైన యేసుక్రీస్తు మానవాళి కోసం సిలువ వేయబడినాడు







**యోహాను సువార్త 17:26 నీవు నాయందు ఉంచిన ప్రేమ వారియందు ఉండునట్లును, నేను వారియందు ఉండునట్లును, వారికి నీ నామమును తెలియజేసితిని, ఇంకను తెలియ జేసెదనని చెప్పెను.**

**సిలువపై వేలాడదీసిన రోజు గుడ్ ఫ్రైడే**

**మంగపేట ఏప్రిల్ 03 మన దునియా న్యూస్**

ఈరోజు మంగపేట మండలంలో కోమటిపల్లి క్రాస్ అగాపే ఓఫిర్ మినిస్ట్రీస్ పాస్టర్ దేవసహాయం బర్నబాస్ ప్రేమానందం. రాజుపేట, పునీత ఫ్రాన్సిస్ జేవియర్ ఏప్రిల్ 3వ తారీఖున పలు చర్చిలలో గుడ్ ఫ్రైడే ఘనంగా జరుకోవడం జరిగింది క్రీస్తును శిలువ వేయటం కల్వరి వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తు చేసుకునే పండుగ క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వేయటం దాదాపు శుక్రవారంమే జరిగింది క్రైస్తవులు విశ్వాసం ప్రకారము యేసుక్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డాడు యేసు క్రీస్తు మరణిస్తే శుభశుక్రవారం లేదా గుడ్ ఫ్రైడే ఎందుకు పిలుస్తున్నాము? అసలు ఈ రోజు శుభం ఎలా అవుతుంది.? మానవాళి పాపాల కోసం సిలువపై ప్రాణాలు అర్పించిన జీసస్ గుడ్ ఫ్రైడే శుభ శుక్రవారం చాలా చాలామంది తెలియని వారు గుడ్ ఫ్రైడే అంటే గుడ్ ఫ్రైడే అంటే క్రైస్తవులు ప్రకారం మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను జీసస్ శిలువపై ప్రాణంగా పెట్టాడని చెబుతారు ప్రభువైన యేసు సిలువపై వేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు యేసుప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడే అని పిలుస్తారు ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవుడ్ని తలుచుకుంటూ ప్రార్థనలో గడుపుతారు ప్రభువైన యేసుని సిలువ వేయబడినప్పుడు మాట్లాడిన ఏడు మాటలు, తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము, నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను, అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి, నా దేవా నా దేవా నన్ను ఎందుకు చెయ్యి విడిచితివి, నేను దప్పిగోనుచున్నాను, సమాప్తమైనది, తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను అని సిలువలో వేలాడుచున్నటువంటి ప్రభువైన యేసు మాట్లాడిన ఏడు మాటలు. గుడ్ ఫ్రైడే క్రైస్తవులకు పవిత్రమైన రోజు ఎందుకంటే యేసుక్రీస్తు సిలువ వేయబడిన రోజు కనుక క్రైస్తవులకు కీలకమైన పండగ రోజు యేసు క్రీస్తు తన ప్రాణాన్ని బలి ఇవ్వడం ద్వారా మానవాళి రక్షణకు మార్గం క్రీస్తు పాట్ల శ్రమల చరిత్రను సజీవ సిలువ మార్గం ద్వారా రూపొందించారు. క్రైస్తవ సంఘం నిజమైన దేవుడు క్రీస్తు ప్రభువు అని, విశ్వసించిన ప్రతి ఒక్కరు నిత్యజీవం పొందుతారని వారి పాపముల నుంచి రక్షించబడతారని అదే విధంగా తిరిగి పరలోక రాజ్యంలో చేరటానికి ప్రభువే స్వయంగా ప్రజల యొక్క పాపములను అతని మీద వేసుకొని సిలువ మరణం ద్వారా వారికి నిత్య జీవితాన్ని ప్రసాదించారని వారి యొక్క విశ్వాసాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం ఫాదర్ చరణ్ ఆధ్వర్యంలో ఆర్ఎంసి సిస్టర్స్ రాజపేట సంఘ పెద్దలు కాటూర్, మల్లారం విశ్వాసులు యువతి యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చూపించాడని క్రైస్తవులు నమ్ముతారు గుడ్ ఫ్రైడే అధ్యాయాన్ని స్మరించుకునే రోజు యేసుక్రీస్తు సిలువ వేయబడ్డారు అని స్మరించుకుంటూ క్రైస్తవులు ఆ రోజు ప్రార్థనలు ధ్యానంతో గడుపుతారు

# సన్‌రైజర్స్ కెప్టెన్సీపై చర్చ.. నాకు కూడా ఇలాగే జరిగిందంటూ ధోనీ విషయాన్ని గుర్తుచేసిన యువీ!





ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అందుబాటులో లేకపోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) జట్టు తాత్కాలిక కెప్టెన్‌గా ఇషాన్ కిషన్‌ను నియమించింది. ఈ నిర్ణయం క్రీడా వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. చాలాకాలంగా జట్టుతో కొనసాగుతున్న యువ ఆల్‌రౌండర్ అభిషేక్ శర్మకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారని అందరూ భావించినప్పటికీ, ఫ్రాంచైజీ యాజమాన్యం ఇషాన్ వైపు మొగ్గు చూపింది. ఈ నిర్ణయం పట్ల టీమిండియా మాజీ దిగ్గజం యువరాజ్ సింగ్ తన అసంతృప్తిని, నిరాశను బహిరంగంగా వ్యక్తం చేశాడు.అభిషేక్ శర్మకు కొన్నేళ్లుగా నెట్స్‌లో శిక్షణ ఇస్తున్న యువరాజ్ సింగ్, అతడిని కెప్టెన్‌గా ఎంపిక చేయకపోవడం సరైంది కాదన్నాడు. స్పోర్ట్స్ తక్‌తో యువీ మాట్లాడుతూ... "ఈ నిర్ణయం నన్ను కాస్త నిరాశపరిచింది. ఇషాన్ కిషన్ ఎదుగుదల అంటే నాకూ ఇష్టమే. కానీ, ఒక ఆటగాడి కోణంలో ఆలోచించండి. అభిషేక్ శర్మ ఏడేళ్లుగా ఒకే ఫ్రాంచైజీకి తన సర్వస్వాన్ని అందిస్తున్నాడు. తన రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఉంటూ, ఆ జట్టును గెలిపించాడు. అలాంటి ఆటగాడికి నాయకత్వ బాధ్యతలు ఇవ్వకపోతే, అతను ఎలాంటి మానసిక స్థితితో ఆడతాడు?" అని యువరాజ్ ప్రశ్నించాడు. అయితే, ఇషాన్, అభిషేక్ మధ్య మంచి స్నేహం ఉండటం ఈ ఎదురుదెబ్బ నుంచి కోలుకోవడానికి సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.ఈ సందర్భంగా యువరాజ్ తన కెరీర్‌లోని ఒక సంఘటనను గుర్తుచేసుకున్నారు. "2007లో భారత జట్టులో నేను వైస్-కెప్టెన్‌గా ఉన్నాను. సెహ్వాగ్, హర్భజన్ సింగ్ వంటి సీనియర్లు ఉన్నారు. కానీ, ఎక్కడి నుంచో వచ్చి ఎంఎస్ ధోనీ కెప్టెన్ అయ్యాడు. దానికి కారణాలు ఏవైనా కావచ్చు. కొందరి తలరాతలో నాయకుడిగా ఎదగాలని రాసిపెట్టి ఉంటుంది. కానీ, ఏళ్ల తరబడి జట్టు కోసం కష్టపడిన వారికి అవకాశం రానప్పుడు ఆటగాడిగా నిరాశ కలగడం సహజం" అని వివరించాడు. ఫ్రాంచైజీ నిర్ణయంతో తాను ఏకీభవించలేనని, అయితే ఇప్పుడు నిర్ణయం జరిగిపోయిందని యువరాజ్ అన్నాడు. "రేపు హైదరాబాద్ గెలిస్తే నా మాటలు తప్పని నిరూపితం కావచ్చు. కానీ, నా అభిప్రాయం ప్రకారం వారి బౌలింగ్ చాలా బలహీనంగా ఉంది. నాయకుడిగా ఎదిగేందుకు ఐపీఎల్ గొప్ప వేదిక. అభిషేక్‌కు ఆ అవకాశం ఇచ్చి ఉండాల్సింది. ఏదేమైనా ఈ నిరాశను పక్కనపెట్టి, కెప్టెన్‌కు మద్దతు ఇస్తూ, జరిగిన అవమానాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత కష్టపడి ఆడాలని అభిషేక్‌కు చెప్పాను" అని యువీ చెప్పుకొచ్చాడు.

# బీఆర్ఎస్ ఖాళీ.. బీజేపీకి చోటు లేదు: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ధ్వజం

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 03**




తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు.క మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. ' బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడింది. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు..

# టేకులగూడెం గ్రామంలో ఏప్రిల్ నెలలో జరిగే బీరమయ జాతర అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది

**మన దునియా, వాజేడు: మార్చి 03**




టేకులగూడెం గ్రామం తెలంగాణలోని చివర గ్రామం అయినా చత్తీసుగడ్ సరిహద్దు ల్లో గిరిజన సంప్రదాయాలతో జాతర ప్రతి సంవత్సరం జరుగుతుంది 04-04-2026 నుండి శనివారం మొదలవుతుంది కడేకల్ నుండి లక్ష్మీదేవార గంగారం నుండి సార్లమ్మ తీసుకొని వీరమయ్యా గుడి దగ్గరికి వెళ్తారు మరియు ఇలవేలుపుతో ఉన్న భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తాయి ఈ జాతర ప్రత్యక్షత భద్రాచలం నుండి చత్తీస్గఢ్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ భక్తులందరూ వస్తారు దీనిక టేకులగూడెంలోని ఆలయ కమిటీ మెంబర్స్ అంతా చాలా భక్తిశ్రద్ధలతో వ్యవహరిస్తారు జాతరలో షాపులు పెట్టుకోవడానికి వారం రోజుల ముందే వేలం పాట పాడుతారు గిరిజనుల అత్యంత ఆరాధ దైవమైన భీష్మ శంకరుడు గా కొలుస్తారు 06-04-2026 జాతర మొక్కులు కొనసాగుతాయి

# హెచ్ పి వి టీకా తీసుకుందాం 14 సంవత్సరాల లోపు బాలికలకు గర్భాశయ క్యాన్సర్ ను నిర్మూలిద్దాం

**మన దునియా, వాజేడు: మార్చి 03**




పేరూరు ఆరోగ్య కేంద్రంలో రేపు అనగా 04-04-2026 నా తెలంగాణ ప్రభుత్వం హెచ్ పి వి టీకాను ప్రారంభించింది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు చదువుకునే అమ్మాయిలకు చదువుకొని అమ్మాయిలకు అందరికీ 14 లోపు సంవత్సరాలు ఉన్న ప్రతి ఆడపిల్లకు ఈ టీకా వేయించుకోవాలని తెలంగాణ కోరడం జరిగింది ముఖ్యంగా ఈ వ్యాక్సిన్ వేసుకోవడం వలన గర్భాశయం లోని క్యాన్సర్ రాకుండా నియంత్రిస్తుందని దీనిమీద ఎటువంటి అపో లేకుండా టీకా వేయించుకుంటే క్యాన్సర్ భారీ నుండి మరణాలు తగ్గుతాయని డాక్టర్లు కోరుతున్నారు

# చిన్న నల్లబెల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**మన దునియా , వాజేడు: మార్చి 03**



గ్రామ సర్పంచ్ జయరాజు ఆహ్వానం మేరకు గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో ముచ్చటించి క్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత మరియు నాయకత్వ లక్ష ణాలను పొందిస్తాయని ఆయన పేర్కొన్నారు ఇలాంటి కీడా కార్యక్రమాలు గ్రామీణ యువత ప్రతిభను వెలికి తీస్తాయి ఎంతో దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షులు వీరమాచనేని అనిల్. తెల్లం హరి క్రిష్ణ సర్పంచ్ జయరాజు సందీప్ రెడ్డి సిద్ది ప్రవీణ్ రామ్ కుమార్ భద్రాచలం నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు నాయకులు కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



## నా అహమే మా బంధానికి కారణం.. ఐశ్వర్యతో బంధంపై అభిషేక్

బాలీవుడ్ స్టార్ జంట అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ బంధంపై ఎప్పటినుంచో రకరకాల ఊహాగానాలు వస్తూనే ఉన్నాయి. వీరిద్దరూ విడిపోతున్నారని, విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో తరచూ ప్రచారం జరుగుతుంటుంది. ఈ నేపథ్యంలో తన భార్య ఐశ్వర్యతో ఉన్న బంధం, కూతురు ఆరాధ్య పెంపకం గురించి అభిషేక్ బచ్చన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు. ఐశ్వర్యతో తన విజయవంతమైన భాగస్వామ్యానికి తన అహమే కారణమని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు.లిల్లీ సింగ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... "నా తల్లిదండ్రులు పెళ్లి చేసుకున్నప్పుడు, మా నాన్న కంటే మా అమ్మే పెద్ద స్టార్. అందుకే భార్య విజయవంతంగా ఉండటం నాకు కొత్తేమీ కాదు. మా బంధం ఎప్పుడూ ఒక భాగస్వామ్యం లాంటిదే. కెరీర్ ప్రారంభం నుంచే నాకు ఐశ్వర్య తెలుసు. మేం మొదట్లో మంచి స్నేహితులం మాత్రమే" అని గుర్తు చేసుకున్నారు.'అహం' అనే పదాన్ని ఆయన నెగటివ్ అర్థంలో వాడలేదు. "నేను గెలవాలంటే నా భాగస్వామి పరుగు ఆపాల్సిన అవసరం లేదని నేను నమ్ముతాను. నా భర్తృత్వాన్ని నిరూపించుకోవడానికి నా భార్య తన పనిని ఆపేయాల్సిన అవసరం లేని బంధం నాకు కావాలి. అదృష్టవశాత్తు ఐశ్వర్య కూడా అలా ఆలోచించదు. అందుకే మా బంధానికి నా అహమే కారణం అన్నాను" అని అభిషేక్ వివరించారు. తన తండ్రి అమితాబ్ బచ్చన్ తనను లాంచ్ చేయలేదని, కానీ తర్వాత తన కోసం 'పా' చిత్రాన్ని నిర్మించారని గుర్తుచేశారు.తమ కుమార్తె ఆరాధ్య బచ్చన్ పెంపకం గురించి మాట్లాడుతూ, అభిషేక్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "తల్లిదండ్రులలో తండ్రులు చాలా చెత్త టీచర్లు. ఎందుకంటే మా భావోద్వేగాలు అడ్డువస్తాయి. మహిళల్లో ఉండే సున్నితత్వం మాలో ఉండదు. మగవాళ్లు ఎక్కువగా చేతల ద్వారా తమను తాము నిరూపించుకోవాలనుకుంటారు" అని తెలిపారు."మా ఇంట్లో, ఆరాధ్యకు మేమిద్దరం ఉత్తమ ఉదాహరణగా నిలవాలని ప్రయత్నిస్తాం. పిల్లలకు ఇది తప్పు, ఇది ఒప్పు అని చెప్పేకంటే, మన ప్రవర్తనతో వారికి ఆదర్శంగా నిలవాలి. తల్లిదండ్రులు నైతిక విలువలతో జీవించినప్పుడు, పిల్లలు కూడా వాటిని చూసి నేర్చుకుంటారు. ఆ విధంగానే వారిని భవిష్యత్తుకు సిద్ధం చేయాలి. మా ఇంట్లో ఎవరు మగాడు, ఎవరు ఆడ అనే పోటీ ఎప్పుడూ ఉండదు" అని ఆయన స్పష్టం చేశారు. కాగా, అభిషేక్, ఐశ్వర్య 2007 ఏప్రిల్ 20న వివాహం చేసుకున్నారు. ఈ ఏడాదితో వారి వైవాహిక బంధానికి 19 ఏళ్లు పూర్తి కానున్నాయి.

## మగవాళ్లకు ఒక రూల్.. ఆడవాళ్లకు ఒక రూలా?": సమాజంపై మంచు లక్ష్మి ఫైర్

ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు తనయగా కాకుండా, నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మంచు లక్ష్మి ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'ఆదిపర్వం', 'దక్ష' చిత్రాలతో అలరించిన ఆమె, మార్చి చివరి వారంలో 'లేచింది మహిళా లోకం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, మన సమాజం మహిళలను చూసే దృక్పథంపై నిప్పులు చెరిగారు.సమాజం మహిళలను జడ్జ్ చేసే విధానాన్ని లక్ష్మి తప్పుబట్టారు. "మగవాళ్లు ఏదైనా బోల్డ్ నిర్ణయాలు తీసుకుంటే అది గొప్ప అని ప్రశంసిస్తారు. అదే ఆడవాళ్లు చేస్తే మాత్రం రకరకాలుగా మాట్లాడుకుంటారు. 'మేము చేస్తే సంసారం.. మీరు చేస్తే ఆ వ్యవహారం' అనే విధంగా ఉంటుంది. ఆ సామెతను నా నోటితో పూర్తిగా చెప్పను కానీ, మీకు అర్థమైందని అనుకుంటున్నాను" అని ఆమె చమత్కరిస్తూనే గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆడవాళ్లు ఇలాగే ఉండాలి, ఇలాగే ప్రవర్తించాలి అని రూల్స్ రాసింది ఎవరని ఆమె ప్రశ్నించారు.తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని లక్ష్మి పంచుకున్నారు. "నా పెళ్లి సమయంలోనే నా భర్తకు ఒక మాట చెప్పాను. నువ్వు ఏ పని చేస్తావో.. అదే పని నేను కూడా చేయగలను అని గుర్తుంచుకోమన్నాను" అని తెలిపారు. తన మాటల ప్రభావమో ఏమో కానీ, తన భర్త ఏదైనా చేయడానికి జంకుతారని, తను చేస్తే లక్ష్మి కూడా చేస్తుందనే భయం ఆయన మనసులో ఉంటుందని ఆమె సరదాగా పేర్కొన్నారు.





## ధనుష్ సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటాడు: సంయుక్త మీనన్

మలయాళ చిత్ర పరిశ్రమ నుండి వచ్చి, టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'గోల్డెన్ లెగ్'గా గుర్తింపు తెచ్చుకున్న అందాల నటి... సంయుక్త మీనన్. బింబిసార, విరూపాక్ష వంటి చిత్రాలతో తెలుగు పరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పవర్ స్టార్ పవన్ చిత్రం 'భీమ్లా నాయక్'తో సంయుక్త రేంజ్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్లింది. తమిళనాడులో కూడా సంయుక్తకు భారీ ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... ధనుష్ సరసన 'సార్' (తమిళంలో వాతి) చిత్రంలో నటించిన అనుభవాన్ని ఆమె పంచుకుంది."ధనుష్ తో పనిచేయడం నాకు ఒక గొప్ప పాఠం లాంటిది. ఆయన సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటారు. కానీ కెమెరా ముందుకు రాగానే అద్భుతమైన శక్తిని ప్రదర్శిస్తారు. ఆయన కథను ఎంచుకున్నారంటే అందులో కచ్చితంగా ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది" అని సంయుక్త ప్రశంసించింది. భవిష్యత్తులో మళ్ళీ ఆయనతో కలిసి నటించాలనే కోరికను ఆమె వ్యక్తం చేసింది.వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన 'సార్' చిత్రం విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ రూ. 100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇందులో మీనాక్షి అనే బోటనీ లెక్చరర్ పాత్రలో సంయుక్త ఒదిగిపోయింది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథాబలమున్న సినిమాలను ఎంచుకోవడమే తన విజయ రహస్యమని ఆమె స్పష్టం చేసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com